క్లుప్తంగా

ప్రకృతి వ్యవసాయ పంటలతో ఆరోగ్యం

మైదుకూరు : ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పండించిన పంటలు ఆరోగ్యానికి ఎంతో మంచిదని నాబార్డు డీడీఎం విజయవిహారి అన్నారు. మండలంలోని జీవీ సత్రంలో శుక్రవారం నాబార్డు సహకారంతో పొదుపు సంఘాల మహిళలకు ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా నాబార్డు డీడీఎం మాట్లాడుతూ కషాయాలతో పండించిన కూరగాయలు అందరికీ అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో డీపీసీసీ కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, సురేష్, సూర్యనారాయణరెడ్డి, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో రక్తహీనతకు చెక్

మైదుకూరు : కిశోర బాలికల్లో ఏర్పడే రక్తహీనతను పౌష్టికాహారంతో నిరోధించాలని మండలంలోని కేవీకే గృహ విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ కాంతిశ్రీ అన్నారు. శుక్రవారం వనిపెంటలోని జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు రక్త పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త మాట్లాడుతూ అందుబాటులో ఉన్న పౌష్టికాహారాన్ని తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శోభ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా బాధ్యతల స్వీకరణ

బ్రహ్మంగారిమఠం : మండల ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా కిషోర్‌కుమార్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. బి.కోడూరు తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న కిషోర్‌కుమార్‌రెడ్డి బదిలీపై బి.మఠానికి వచ్చారు.

నిధుల మంజూరు

బ్రహ్మంగారిమఠం : మఠంలో ప్రస్తుతం వివిధ దశల్లో ఉన్న అభివృద్ధి పనులకు తోడు మరో రూ.78.50 లక్షల విలువైన అభివృద్ధి పనులు మంజూరైనట్టు జిల్లా ఎండోమెంట్ ఏసీ, మఠం ఇన్‌చార్జీ పిట్‌పర్సన్ శంకర్‌బాలాజీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవదాయశాఖకు అనుమతుల కోసం పంపగా అనుమతులు వచ్చాయన్నారు. మంజూరు అయిన నిధులలో రూ 34.50లక్షలు గుడికి దక్షణ భాగంలో ఉన్న వంక దగ్గర కట్‌స్టోన్‌తో ఫ్లోరింగ్ ఏర్పాటు, రూ 44లక్షలతో హైటెక్ విద్యుత్ దీపాలు ఏర్పాటుకు మఠం నిధులు ఖర్చుచేయనున్నట్లు తెలిపారు.

పంట రుణాలు రెన్యువల్ చేసుకోవాలి

అట్లూరు : రైతులు తీసుకున్న పంట రుణాలను సకాలంలో రెన్యువల్ చేసుకుని ప్రభుత్వ వడ్డీ రాయితీ పొందాలని అట్లూరు సహకార పరపతి సంఘం అధ్యక్షుడు ముడమాల ప్రభాకర్‌రెడ్డి ఆ బ్యాంక్ సీఈఓ గురయ్య అన్నారు. అలాగే రుణాలు పొంది రెన్యువల్ చేసుకోని రైతులు మార్చి నెల 31వ తేదీ లోపల పట్టాదార్ పాసు పుస్తకంతో పాటు 1బి, అడంగల్, ఆధార్‌కార్డు, నాలుగు పాస్‌పోర్టు సైజు ఫొటోలు తీసుకుని అట్లూరు ప్రాథమిక సహకార పరపతి సంఘం కార్యాలయానికి వచ్చి రుణాలు రెన్యువల్ చేయించుకోవాలన్నారు.

ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ అధికారుల తనిఖీ

ప్రొద్దుటూరు : పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను శుక్రవారం విజిలెన్స్ అధికారులు తనిఖీ చేశారు. విజిలెన్స్ అధికారులైన ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీసు ఇదురు బాషా, ఏఓ ఇ.బాలగంగాధర్ రెడ్డి, గంగిరెడ్డి, రమేష్, నాగేశ్వరరావు, పీసీ మరియం, ప్రొద్దుటూరు మండల వ్యవసాయాధికారి శివశంకర్‌రెడ్డి బృందాలుగా విడిపోయి ఎరువుల దుకాణాల్లో తనిఖీలు చేపట్టారు.

అడ్వాంటా వారి ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు

కాశినాయన : మండలంలోని వరికుంట్ల ప్రాథమికోన్నత పాఠశాలలో అడ్వాంటా సీడ్స్ ఆధ్వర్యంలో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. సీడ్స్ ఆర్గనైజర్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్‌ను అడ్వాంటా ప్రతినిధి సతీష్‌హెగ్డే శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సత్యనారాయణరెడ్డి, కంపెనీ ప్రతినిధులు చైతన్యవర్మ, మధుసూదన్‌రెడ్డి, రెనిత, చైతన్య, రైతులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై ఆరోపణలు తగవు

– కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్‌రెడ్డి

ప్రొద్దుటూరు : ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద రెడ్డిపై టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి జీవీ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి అసత్య ఆరోపణలను తరచూ చేస్తుండటం బాధాకరమని 32వ వార్డు కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్‌రెడ్డి అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసే రాజకీయ నాయకుడు ఎన్నటికీ ప్రజల్లో మనుగడ సాగించలేరని తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. బొందిలి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రజనిపై నమోదైన దొంగనోట్ల కేసులో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి హస్తం ఉందని అసత్య ఆరోపణలు చేయడం సరికాదన్నారు. నిజాయితీ, నీతితో ప్రజల విశ్వాసం పొందాలే తప్ప అబద్ధాలతో ఎన్ని రోజులు కాలం గడుపుతారన్నారు. ఈ కారణంగానే ప్రవీణ్ ఎదుగదల ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. టీడీపీ పట్టణాధ్యక్షురాలు బోగాల లక్ష్మీనారాయణమ్మ ద్వారా మహిళలకు మోసం చేసిన మొత్తం రూ.34లక్షలు చెల్లిస్తానని ప్రవీణ్ ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు.

వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు : వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి కోరారు. ప్రొద్దుటూరులో మరో జెండా కనిపించకూడదని అన్నారు. స్థానిక శ్రీదేవి కల్యాణ మండపంలో శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 1 నుంచి 23వ వార్డు సచివాలయ పరిధిలోని కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండో మారు జగన్‌ను ముఖ్యమంత్రిగా, మూడో మారు తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.

చేసిన అభివృద్ధిని చెప్పి ఓట్లు అడుగుదాం :

ప్రభుత్వం 87 శాతం మందికి వివిధ సంక్షేమ పథకాల ద్వారా కుటుంబాన్ని బట్టి నెలకు రూ.10వేల వరకు మంజూరవుతోందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద రెడ్డి తెలిపారు. డ్వాక్రా రుణమాఫీతోపాటు అనేక పథకాలను ప్రభుత్వం అమలు చేసిందన్నారు. చేసిన అభివృద్ధిని చెప్పి ఓటు అడగాలని కోరారు. మన బడి నాడు-నేడు ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలల రూపురేఖలను ప్రభుత్వం మార్చిందన్నారు. కేవలం రోడ్లు, కాలువలు నిర్మిస్తే అభివృద్ధి కాదని, భవిష్యత్తు తరాలను గుర్తించి ముఖ్యమంత్రి జగన్ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. చంద్రబాబు పాలనకు, జగన్ పరిపాలనకు వ్యత్యాసాన్ని ఇళ్ల వద్దకు వెళ్లినప్పుడు వివరించాలని కోరారు. ఈ నెల 11 నుంచి మా భవిష్యత్తు మేరే జగనన్న కార్యక్రమాన్ని ఆయా వార్డుల పరిధిలోని క్లస్టర్లలో ప్రారంభించడం జరుగుతుందన్నారు. గృహ సారథులు బ్యాడ్జీలు ధరించి ఇళ్ల వద్దకు వెళ్లాలని కోరారు. అవాస్తవాలు ప్రజలకు చెప్పి చంద్రబాబును అధికారంలోకి తెచ్చేందుకు పచ్చ మీడియా కుట్రపూరితంగా వ్యవహరిస్తోందన్నారు. ప్రొద్దుటూరు పట్టణంలో అభివృద్ధి పనులకు ఒకే మారు సీఎం జగన్ మోహన్ రెడ్డి రూ.600 కోట్లు మంజూరు చేశారని, సంక్షేమ పథకాల ద్వారా రూ.1076 కోట్లు లబ్ధి చేకూరిందన్నారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరు నాగేంద్రారెడ్డి, వార్డు సచివాలయాల ఇన్‌చార్జీలు కాకర్ల నాగేశ్వారెడ్డి, పోసా భాస్కర్, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ పట్టణాధ్యక్షులు కామిశెట్టి బాబు, కోనేటి సునంద, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఎంపీపీ శేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

‘అడిగిన వారికి పని కల్పించండి’

గోపవరం : ఉపాధి హామీ పథకం ద్వారా పని అడిగిన కూలీలకు పనులు కల్పించాలని ఎంపీడీఓ హరినారాయణ ఉపాధి సిబ్బందికి ఆదేశించారు. శుక్రవారం మండలంలోని కాలువపల్లె గ్రామ పంచాయతీలో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించారు. మస్టర్‌లో నమోదు చేసిన కూలీల వివరాలను పరిశీలించారు. ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇచ్చిన కొలతల ప్రకారం పనులు చేసుకున్నట్లైతే గిట్టుబాటు కూలీ వస్తుందని తెలిపారు. అంతకు ముందు కాలువపల్లెలో జరుగుతున్న జగనన్న ఇళ్ల నిర్మాణాలను సచివాలయ సిబ్బందితో కలిసి పరిశీలించారు. త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. బిల్లులు సకాలంలో వస్తున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు.

రేపు బిందు ప్రాసన

చాపాడు : మండల కేంద్రమైన చాపాడులోని ఆయుర్వేద గ్రామ అసుపత్రి వద్ద ఆదివారం ఉచితంగా స్వర్ణ బిందు ప్రాసన మందు పంపిణీ చేయనున్నట్లు డాక్టర్ జీఏ రవికుమార్ తెలిపారు. 0- 16 సంవత్సరాల వయస్సు కలిగిన ప్రతి ఒక్కరూ ఈ మందులు వినియోగించుకోవచ్చన్నారు. దీని వలన వ్యాధి నిరోధక శక్తి, జ్ఞాపక శక్తి, జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంటుందన్నారు.

చేసిన మంచిని ప్రజలకు వివరించండి

ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి



శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ డీసీ.గోవిందరెడ్డి

బద్వేలు అర్బన్ : రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు వివరిస్తూ రాబోవు ఎన్నికల్లో మళ్లీ వైఎస్సార్ సీపీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు ఎస్.వి.జగన్‌మోహన్ రెడ్డిలు తెలిపారు. శుక్రవారం స్థానిక నెల్లూరురోడ్డులోని వేంకటేశ్వరస్వామి కల్యాణ మండపంలో నిర్వహించిన సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్ల శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తుంటే ప్రతిపక్షాలు, ఎల్లోమీడియా ప్రభుత్వంపై దుష్ప్రచారాలు చేస్తూ బురదజల్లే కార్యక్రమం చేపడుతోందని, దీనిని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా గత ప్రభుత్వ హయాంలో అందుతున్న పథకాలు, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అందుతున్న పథకాల మధ్య తేడాలను ప్రజలకు వివరించి వారిని చైతన్యపరచాలన్నారు. గృహసారథుల వల్ల వలంటీర్ల విధులకు ఏమాత్రం ఆటంకం ఉండదని, వలంటీర్లకు ఇచ్చే గౌరవం, ప్రాధాన్యత ఏమాత్రం తగ్గదని, ప్రతిపక్షాలు సృష్టించే అపోహలను నమ్మవద్దని కోరారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ గుర్తింపు, న్యాయం జరుగుతుందన్నారు. వలంటీర్లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు సమష్టిగా ముఖ్యమంత్రి ఆశయసాధన కోసం పనిచేయడంతో పాటు వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేసేందుకు చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతనంగా నియమించబడిన గృహసారథులకు కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, అడా చైర్మన్ గురుమోహన్, నియోజకవర్గ బూత్‌కన్వీనర్ల సమన్వయకర్త కె.రమణారెడ్డి, గిద్దలూరు అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులు బంగారు శీనయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్లు గోపాలస్వామి, సాయికృష్ణ, మున్సిపాలిటీ కన్వీనర్ యద్దారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పుత్తాలక్ష్మీ దేవి శ్రీరాములు, వైస్ చైర్మన్ సుబ్బారెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి వెంకటేశ్వర్లు, ప్రతాప్‌కుమార్, ఆయా వార్డుల ఇన్‌చార్జిలు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

కర్నూలుకు వెళ్లి పింఛన్ అందజేత

ప్రొద్దుటూరు : మున్సిపాలిటీ పరిధిలోని సంజీవనగర్‌లో ఉన్న 8వ వార్డు సచివాలయం పరిధిలో నివసిస్తున్న బీడోళ్ల నాగరాజు లివర్ ఆపరేషన్ కోసం కర్నూలులోని ఆస్పత్రికి వెళ్లి చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న వార్డు వలంటీర్ మేకల నరేష్ కర్నూలు ఆస్పత్రికి వెళ్లి శుక్రవారం పింఛన్ అందించారు.

సంక్షేమంతో లబ్ధిదారుల్లో సంతోషం

ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

ఖాజీపేట : గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి సీఎం జగన్ గ్రామ స్వరాజ్యాన్ని తీసుకువచ్చారని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రావులపల్లె పంచాయతీ పాటిమీదపల్లె, కుమ్మరావులపల్లె, రావులపల్లె హరిజనవాడ, రావులపల్లె గ్రామాల్లో నిర్వహించారు. ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్న లబ్ధిదారులతో మాట్లాడారు. లబ్ధిని తెలియజేశారు. లబ్ధిదారులు ప్రభుత్వ పనితీరు పట్ల సంతోషాన్ని ఎమ్మెల్యేకు వ్యక్తం చేశారు. గ్రామాల్లో చిన్నచిన్న సమస్యలపై స్పందించి పరిష్కార మార్గాలను అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ చిన్న పనికావాలన్న మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సి వచ్చేదన్నారు. నేడు సచివాలయ వ్యవస్థ పల్ల మీ గ్రామంలోనే మీ సమస్యల పరిష్కారం జరుగుతోందని అన్నారు. గ్రామాల్లో సచివాలయంతోపాటు ఆరోగ్య కేంద్రం, రైతు భరోసా కేంద్రాల ఏర్పాటు చేశామన్నారు. దీనివల్ల రైతులకు, స్థానిక ప్రజలకు ఎంతో మేలు ఉంటుందన్నారు. నాడు- నేడు ద్వారా ఇటు విద్య రంగంలో అలాగే వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులను ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. మంచి పరిపాలన అందిస్తున్న జగన్ ప్రభుత్వాన్ని నిండు మనసుతో ఆశీర్వదించండి. ఏపీఐఐసీ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, జెడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు కరీముల్లా, రావులపల్లె ఎంపీటీసీ సుబ్బారెడ్డి, రావులపల్లె సర్పంచ్ శివరామిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గోపాల్‌రెడ్డితోపాటు, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు అన్నవరంలో..

చాపాడు : మండలంలోని అన్నవరం గ్రామంలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీపీ తెలిదేల లక్షుమయ్య పేర్కొన్నారు. మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఉదయం 6 గంటల నుంచి ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులతో కలసి ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాల మంజూరు, స్థానిక సమస్యలపై అడిగి తెలుసుకోనున్నారు.

గ్రామ సచివాలయం, ఆర్బీకే ప్రారంభం..

అన్నవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాలను శనివారం ఎమ్మెల్యే ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులందరూ హాజరుకావాలని ఎంపీపీ లక్షుమయ్య తెలిపారు.

పేదల సంక్షేమమే సీఎం జగన్ లక్ష్యం

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు : పేదల సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని కొత్తపల్లె గ్రామ పంచాయతీ అమృతానగర్‌లో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడపగడపకు తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి సంక్షేమ బావుటను అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అమృతానగర్ అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశామన్నారు. ఓ వైపు సిమెంటు రోడ్లు, మరో వైపు డ్రైనేజీ కాలువలను నిర్మించామన్నారు. గత ప్రభుత్వం ఈ కాలనీని పట్టించుకోకపోవడంతో సమస్యలు ఎక్కువగా ఉన్నాయన్నారు. అమృతానగర్‌పై ప్రత్యేక దృష్టిని సారించి ప్రధాన సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామన్నారు. రోడ్లు, కాలువలు, వీధి లైట్లు, వర్షాకాలంలో నీరు నిలిచి పారిశుద్య సమస్య, తమకు పట్టా ఉన్నా ఇంటి స్థం చూపలేదనే వారు ఇలాంటి సమస్యలు ఎన్నో ఇక్కడ ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి మెనూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, నాయకులు కొనిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, కొనిరెడ్డి శ్రీనివాసులరెడ్డి, ఎంపీటీసీ భాగ్యమ్మ, డిష్ శ్రీను, మండల మాజీ ఉపాధ్యక్షుడు మల్లేల రాజారాంరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరు నాగేంద్రారెడ్డి, మండల కన్వీనర్ మార్తల ఓబుళరెడ్డి, సానపురెడ్డి ప్రతాప్‌రెడ్డి, బండారు సూరి తదితరులు పాల్గొన్నారు.

నేడు అమృతానగర్ 3లో..

మండలంలోని కొత్తపల్లె గ్రామ పంచాయతీలోని అమృతానగర్-3లో శనివారం ఉదయం 7.30 గంటలకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మార్తల ఓబుళరెడ్డి తెలిపారు.

అవినీతికి ఆస్కారం లేకుండా పథకాల అమలు

రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తావిజయప్రతాప్‌రెడ్డి



విద్యార్థులతో మట్లాడుతున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయప్రతాప్‌రెడ్డి

బద్వేలు అర్బన్ : పేదల ఆకలి తీర్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న వివిధ పథకాలలో అవినీతికి ఆస్కారం లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులతో పాటు ప్రతిఒక్కరిపై ఉందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. వైఎస్సార్ జిల్లా బద్వేలులోని గుండంరాజుపల్లె, చిన్నకేశంపల్లె, ఉప్పతివారిపల్లె గ్రామాల్లో పలు రేషన్‌షాపులను, అంగన్‌వాడీ కేంద్రాలను శుక్రవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఇందులో భాగంగా చిన్నకేశంపల్లె రేషన్ దుకాణంలో బియ్యం కొలతల్లో వ్యత్యాసం ఉండటంతో దుకాణాన్ని సీజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాల్లో పాలు పంపిణీ చేయకుండా నిల్వ ఉంచడంపై అంగన్‌వాడీ కార్యకర్తకు మెమో జారీ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ షాపుల ద్వారా పేద ప్రజలకు అందిస్తున్న నిత్యావసర సరుకుల పంపిణీలో అవకతవకలు జరిగినా అలసత్వం వహించినా ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి మాట్లాడుతూ దేశంలోని 29 రాష్ట్రాల్లో ఏపీలో అమలవుతున్న విధంగా మధ్యాహ్న భోజనం మెను ఎక్కడా లేదన్నారు.